బండమీది పల్లిలో విద్యుత్ బాధలు

- నాలుగు రోజుల క్రితం తెగిన విద్యుత్ వైర్లు
- అంధకారంలో మగ్గిన గ్రామస్తులు
- ఏడీఏ, ఏఈకి ఫిర్యాదు చేసినా కన్నెత్తి చూడని వైనం
- సొంతంగా తెగిన వైర్లను సరిచేసుకున్న గ్రామస్తులు

చెట్ల మధ్య విరిగిపోయిన విద్యుత్ వైర్లు

పెద్దేముల్, జులై 21 (ఆంధ్రప్రభ) : పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామంలో ఏర్పడిన విద్యుత్ సమస్యలతో గ్రామస్తులు బాధలు పడుతున్నారు. నాలుగు రోజుల క్రితం విద్యుత్ వైర్లు తెగిపోవడంతో గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోజుల తరబడి గ్రామస్తులు అంతా చీకట్లోనే మగ్గిపోయారు. గ్రామంలోని విద్యుత్ సమస్యపై మండల విద్యుత్ ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. పెద్దేముల్ మండల కేంద్రం నుంచి గ్రామానికి విద్యుత్ సరఫరా జరుగుతుంది. గ్రామంలో చాలా రోజులుగా విద్యుత్ వైర్లు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో గాలి దుమారానికి వైర్లు తెగిపోతున్నాయి. గ్రామంలో గుబురుగా ఉన్న చెట్ల మధ్యలో నుంచి విద్యుత్ వైర్లు ఉన్నాయి. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని రక్షణ చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. పట్టించుకునే వారు లేకపోవడంతో నాలుగు రోజుల క్రితం విద్యుత్ వైర్లు తెగిపోయి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ మాణెప్ప విషయాన్ని మండల విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా కూడా అధికారులు ఎవ్వరు స్పందించలేదని సర్పంచ్ మాణెప్ప ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచుగా ఉన్నందుకే స్పందించడం లేదంటూ ఆవేధన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని ఏఈతో పాటు ఏడీఏకు ఫిర్యాదు చేసినా ఎవ్వరు కన్నెత్తి చూడలేదని అన్నారు. నాలుగు రోజులుగా విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని తెలిపారు. రాత్రి సమయంలో భయాందోళనకు గురైనట్లు తెలిపారు. ముందే వర్షాకాలం కావడంతో విషకాటకాల నుంచి బెంబేలెత్తిపోయినట్లు తెలిపారు. చివరకు మంగళవారం గ్రామస్తులే సొంతంగా వైర్లను సరిచేసుకున్నారు. సమస్యలు పరిష్కరించండి సార్లు అని మొత్తుకున్నా అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సమస్యలపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పట్టించుకోవడం లేదని ఆరోపించిన సర్పంచ్ మాణప్ప

విద్యుత్ లేకపోవడంతో రాత్రిలో ఏర్పడిన చీకట

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కీసర, జులై 21 (ఆంధ్రప్రభ) : గత కొంతకాలంగా కీసరలో నివాసం ఉంటున్న అరుమాల లక్ష్మి బస్ స్టాప్‌కు వెళ్లి, తిరిగి వస్తు కీసర హోండా షోరూం ముందు రోడ్డు దాటు తుండగా ఏపీ 29 టిబి 4271 డీసీఎం అతివేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయింది. ఆ వెంటనే డీసీఎం వాహనం వెనుక వస్తున్న టీజీ 08 డబ్ల్యు 1164 కారు రోడ్డుపై పడి ఉన్న లక్ష్మి పైకి దూసుకెల్లడంతో ఆమెకు తీవ్రమైన గాయాలయి అక్కడికక్కడే మరణించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యామన్మంది ప్రజలు వేలం యొక్క నియమ నిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

వేలం తేది : 30-07-2026న ఉ॥11.00గం॥లకు

క్ర.సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు
1	జూబ్లీహిల్స్	103942523341	భూపాల్ ఆర్ మాధవి
2	జూబ్లీహిల్స్	103942523343	భూపాల్ ఆర్ మాధవి
3	జూబ్లీహిల్స్	103942523535	మాదగోని కిరణ్‌కుమార్
4	జూబ్లీహిల్స్	103942523506	మాదగోని దీపిక
5	జూబ్లీహిల్స్	103942523433	ముస్తాపేట వి క్రిష్ణా గౌడ్
6	జూబ్లీహిల్స్	103942523430	ముస్తాపేట వి క్రిష్ణా గౌడ్
7	జూబ్లీహిల్స్	103942523500	లంకా ఎ రెడ్డి

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

జాతీయ బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై విద్యార్థులకు శిక్షణ

- అత్యవసర సమయాల్లో సీఆర్‌పీ విధానంపై అవగాహన

సీఆర్‌పీ విధానంపై వివరిస్తున్న వైద్య నిపుణులు

సీఆర్‌పీ శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

శామీర్ పేట, జులై 21 (ఆంధ్రప్రభ) : విద్యార్థులకు జాతీయ బేసిక్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమం ద్వారా ప్రాణ రక్షణలో సమయస్ఫూర్తిపై శిక్షణ, అవగాహన కల్పించారు. మంగళవారం శామీర్ పేటలోని సాంఘీక సంక్షేమా గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ బేసిక్ లైఫ్ సపోర్ట్ (బిఎల్ఎస్),కార్డియోపల్మానరీ రీసర్కిటేషన్(సిపిఆర్) దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ఎస్ విద్యార్థినీలకు ప్రత్యేక హ్యాండ్స్- ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) - ట్విన్ సిటీస్ బ్రాంచ్, యశోద హాస్పిటల్స్, హై టెక్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వి. స్రవంతి, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. గీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.కె. అనిత, అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణలో వైద్య నిపుణులు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను ఎలా కాపాడాలి అనే సీపీఆర్ చేసే విధానంపై బేసిక్ లైఫ్ సపోర్ట్ (బిఎల్ఎస్) పద్ధతులు, చెస్ట్ కంప్రెషన్స్, ఏఈడి వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ విద్యార్థినులకు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. గీత మాట్లాడుతూ విద్యతో పాటు జీవన నైపుణ్యాలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. వి. స్రవంతి మాట్లాడుతూ ప్రాణరక్షణలో సమయస్ఫూర్తి ఎంత ముఖ్యమైనో వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. అనిత మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా విద్యార్థినులకు ఇలాంటి ప్రాయోగిక శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ప్రాణరక్షకుడిగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలో
అక్రమాలకు తావుండొద్దు

ఘట్‌కేసర్, జులై 21 (ఆంధ్రప్రభ) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని ఆర్.జి.కె కాలనీలో మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వో), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ ఏ)లు, కాంగ్రెస్ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు లేదా అన్యాయమైన తొలగింపులు జరగకుండా బీఎల్వో, బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ అధ్యక్షుడు రాజేష్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్, నాగరాజు, రమేష్, ఆంజనేయులు, పద్మ, నాయకులు, స్థానిక కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాంతాల కోసం పోరాడిన కార్యకర్తకు గుర్తింపు

ఘట్‌కేసర్, జులై 21 (ఆంధ్రప్రభ) : పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న కార్యకర్తలకు బీజేపీలో తగిన గుర్తింపు లభిస్తుందని మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా, పీఎంఈజీపీ సెల్ కో-కన్వీనర్‌గా నియమితులైన కప్పర గళ్ళ కరుణాకర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఔషపూర్‌లోని తన నివాసంలో కరుణాకర్‌ను ఏనుగు సుదర్శన్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. సుమారు 35 ఏళ్లుగా పార్టీకి అంకితభావంతో సేవలు అందించిన తన మిత్రుడికి రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడంతో గర్వంగా ఉందని, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ చలవాది ప్రవీణ్ రావు, రాచకట్ల శ్రీశైలం, సత్యనారాయణ, కుమారస్వామి, చిరంజీవి, వెంకటేష్ మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 09, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057
శాఖ కార్యాలయం : షాప్ నెం.9 & 10, ఎబి కాంప్లెక్స్, ఫరూక్‌నగర్, షాద్‌నగర్,రంగారెడ్డి, తెలంగాణ -509216

బహిరంగ ప్రకటన (స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హామీగల రుణదాత)నకు తనఖా ఉంచిన స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు ప్రకటన

యాచన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు(లు) లేదా వారి న్యాయ వారసులు/ప్రతినిధులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన/ఛార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హామీగల రుణదాత) యొక్క అధీకృత అధికారిచే చేపట్టబడిన స్వాధీనత అనుసరించి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, సహరుణగ్రహీతలు లేదా గ్యారంటార్ల నుండి బకాయిలు రాబట్టుట కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన 25-ఆగస్టు-2026 (ఇ-వేలం తేదీ)న విక్రయించబడును. రిజర్వు ధర మరియు బయానాసొమ్ము ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. బిడ్ పారంతో పాటు బహిరంగ ఇ-వేలంలో పాల్గొనుట కొరకు డిమాండ్ డ్రాఫ్ట్/ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా ఇఎండి 24-ఆగస్టు-2026న సా. 5.00 గంల లోపు శాఖ కార్యాలయం :షాప్ నెం.9 & 10, ఎబి కాంప్లెక్స్, ఫరూక్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ - 509 216 వద్ద హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి పేరున జమ చేయవలెను.

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు)/ సహరుణగ్రహీత (లు)/ గ్యారంటారు (లు)/ న్యాయవారసుడు (లు) /న్యాయప్రతినిధి(లు) యొక్క పేరు	డిమాండు నోటీసు తేది / తేదీ నాటికి మొత్తం	స్వాధీనత రకం (నిర్మాణాత్మక/ భౌతిక)	రిజర్వు ధర / బయాన సొమ్ము
HHFSHA LAP2400 0056969	శ్రీ/శ్రీమతి తుర్పు వెంకటరెడ్డి, శ్రీ/శ్రీమతి తూర్పు మాణిక్యరెడ్డి, శ్రీ/శ్రీమతి తూర్పు సుజాత	16-03-2026, రూ.12,21,224,62/- 13-07-2026 నాటికి	నిర్మాణాత్మక	రూ.28,41,600/- / రూ.2,84,160/-

ఆస్తి వివరణ: సోలిపేట గ్రామం మరియు గ్రామ పంచాయతీ, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు రిజిస్ట్రేషన్ చేవెళ్ల, రంగారెడ్డి జిల్లా వద్ద గల విస్తీర్ణం 74.00 చ.గ.లలో కూలగొట్టబడిన ఇంటి నెం.265 పూర్తిగా మరియు సరిహద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : గోపాల్ రెడ్డి ఇల్లు, తూర్పు : టి.అరుణమ్మ ఇల్లు, పడమర : టి.సత్తిరెడ్డి ఇల్లు. పై ఆస్తులు రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు చేవెళ్ల రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో ఉన్నవి.

నియమ నిబంధనలు: ఇ-వేలం ప్రతి పది నిమిషాల లిమిటెడ్ పొడగింపుతో 25 ఆగస్టు 2026 (ఇ-వేలం తేదీ)న ఉ.11.00 గం.ల తరువాత పోర్టల్ ద్వారా నిర్వహించబడును.
ఆసక్తిగల కొనుగోలు దారులు/బిడ్డర్లు "హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా గాని ఇఎండి మొత్తం జమచేయవలసి ఉంటుంది. ఇఎండి మొత్తం ఇ- వేలం ముగిసిన తరువాత సఫలీకృతం కాని బిడ్డర్లకు వాపసు చేయబడును.
ఈ-వేలం యొక్క నియమ నిబంధనలు: 1. ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడ అలా ప్రాతిపదికన" & "అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన" & "ఎటువంటి రుణ బాధ్యత లేకుండా" ఉంటుంది మరియు "ఆన్‌లైన్"లో నిర్వహించబడును. **2.** బిడ్‌పెంపు మొత్తం 25 లక్షల వరకు రిజర్వుధర కొరకు రూ.15,000 (పదిహేను వేల రూపాయలు మాత్రమే), 25 లక్షల పైన, 50 లక్షల వరకు రిజర్వు ధర రూ.25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే), 50 లక్షల పైన ఒక కోటి వరకు రిజర్వు ధర రూ.50,000 (యాభై వేల రూపాయలు మాత్రమే), 1 కోటి పైన రిజర్వు ధర కొరకు రూ. 1,00,000 (ఒక లక్షా రూపాయలు మాత్రమే) ఉండాలి. **3.** ఇ-వేలం శ్రీ ధరణి కృష్ణ-9948182222 (హెల్ప్ నెం.(లు): సపార్ట్ ల్యాండ్ లైన్ నెం.: +91 124 4302020/2021/2022/2023/2024 సపోర్ట్ మొబైల్ నెం.:+91 7291981124/25/26 మరియు ఇ-మెయిల్ :support@bankeauctions.com/andhra@c1india.com) వారి వెబ్ పోర్టల్ https://bankeauctions.com ద్వారా మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారిచే నిర్వహించబడును. **4.** హామీగల రుణదాతల యొక్క పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎటువంటి రుణభారాలు లేవు. అయితే ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, వేలంనకు ఉంచిన ఆస్తి టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయింలు/హక్కులు /బకాయిలు సంబంధించి వారి బిడ్లు సమర్పించుటకు ముందు వారు స్వయంగా విచారించుకోవలెను. దీనికి సంబంధించి ఇ-వేలం ప్రకటన పూర్తిగా కట్టుబడి ఉండదు మరియు హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం వహించదు. **5.** అధీకృత అధికారి/హామీగల రుణదాత ఏవేని మూడవ పార్టీ క్లెయింలు/ హక్కులు/ బకాయిలు కొరకు ఏ విధముగానూ బాధ్యులుకారు. అమ్మకం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన రూల్స్/నిబంధనలకు లోబడి ఉంటుంది. ఇ-వేలం యొక్క ఇతర నియమ నిబంధనలు దిగువ తెలిపిన వెబ్‌సైట్ www.herohousingfinance.com లో ప్రచురించబడినవి. **6.** ఆస్తి వివరాల కొరకు మరియు ఆస్తి సందర్శించుటకు **శేఖర్ సింగ్/9711522275/** shekhar.singh@herohfl.com/ **ప్రతీమేష్ తపసే/7304501990/**prathmesh.tapase@herohfl.com లో సంప్రదించగలరు. **7.** భావి బిడర్లు ముందస్తు అనుమతితో **18 ఆగస్టు 2026న ఉ.11.00 గం.ల నుండి మ.2.00 గం.ల** మధ్య పరిశీలించవచ్చును.

రుణగ్రహీత/ గ్యారంటారు/తనఖాదారులకు 30 రోజుల అమ్మకం నోటీసు

పైన పేర్కొన్న రుణగ్రహీత/తనఖాదారులకు/గ్యారంటారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వేలం తేదీ లోపు తేదీ నాటికి వడ్డీ మరియు వ్యయాలతో సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధముగా మొత్తాన్ని చెల్లించాలి. లేని యెడల ఆస్తి వేలం వేయబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉంటే మీ నుండి వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకోబడును.
అమ్మకం యొక్క పూర్తి నియమ, నిబంధనల కొరకు హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హామీగల రుణదాత) వెబ్‌సైట్ అనగా www.herohousingfinance.com లో https://uat.herohomefinance.in/hero_housing/other-notice లో ఇవ్వబడిన లింకును దయచేసి పరిశీలించగలరు.

తేది : 22-07-2026 **సం/ హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు అధీకృత అధికారి**
ప్రదేశం : రంగారెడ్డి **ప్రతీమేష్ తపసే/7304501990/prathmesh.tapase@herohfl.com**